క్లుప్తంగా

ఉన్నతాధికారుల వైఖరి సరికాదు

ఖమ్మం సహకారనగర్: 317 జీఓ బాధితుల పట్ల ప్రభుత్వ విద్యాశాఖ సంచాలకులు ప్రజాస్వామిక వైఖరిని వీడనాడాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వెంకటేశ్వరరావు, ఎస్.విజయ్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 317 జీఓ ద్వారా ఉపాధ్యాయులను, విద్యారంగాన్ని సంక్షోభితం చేసి కుటుంబాలను చిన్నాభిన్నం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. టీపీటీఎఫ్ లాంటి ప్రశ్నించే సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్‌లు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు.

సభ్యత్వ నమోదు.. నెలాఖరు వరకే

ఖమ్మంలీగల్: నగరంలో న్యాయవాద సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరందుకుంది. ఈ సభ్యత్వ నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉండడంతో సీనియర్, జూనియర్ న్యాయవాదులు సభ్యత్వ నమోదు కోసం ప్రత్యక్షంగా హాజరైన రుసుము చెల్లిస్తున్నారు. న్యాయవాదులు త్వరగా సభ్యత్వ నమోదును పూర్తి చేసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు కోరారు.

అమరుల ఆశయసాధనకు ఉద్యమించాలి

ఖమ్మంరూరల్: అమరుల ఆశయసాధనకు ఉద్యమించాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని మంగళగూడెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సురేష్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సురేష్ మృతి విప్లవోద్యమానికి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజావ్యతిరేక విధానాల పట్ల తాము అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. న్యూడెమోక్రసీ నాయకులు బి.నాగరాజు, ఎన్.ఉపేందర్, ఎస్.సుదర్శన్, శంకర్, పి.మోహన్‌రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరిక

నేలకొండపల్లి: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో వివిధ పార్టీల నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్‌టీపీలో షర్మిల పీఏ నంద్యాల రవీందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి సైదులు, నాయకులు సైదారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సాయం

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండా పరిధిలోని నాయుడుపేటలో నలుగురి పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ బుధవారం ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, వెంకన్న, జర్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడులో 'కంటి వెలుగు'

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడులో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మండల ఎంపీపీ బోడ మంగీలాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ జయరాం, సుబ్లేడు వైద్యాధికారి వసుంధర, సర్పంచ్ రామసహాయం హరితారెడ్డి, ఎంపీటీసీ పాప్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీపీఎం మండల నాయకులు వి.సుదర్శన్‌రెడ్డి బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు నండ్ర ప్రసాద్, ఎస్.కృష్ణ, డి.బ్రహ్మం, జి.వీరబాబు, బి.నాగేశ్వరరావు, సంగయ్య, వై.కృష్ణ, లక్ష్మీనారాయణ, మధురెడ్డి, కె.రవి, చక్రవర్తి, ఏ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

తిరుమలాయపాలెం: ఇటీవల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు తాతా నిఖిల్ బెంగుళూరులో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో బుధవారం ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు గ్రంథాలయ చైర్మన్ గోవిందు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు ఆర్మీ రవి సీనియర్ జర్నలిస్టు నాగరాజు తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మధు, అతడి సోదరుడు విశ్వేశ్వరరావును పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, పఠాన్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	హంట్

- ఖమ్మంవ్యవసాయం

నాణ్యమైన వైద్యం మరింత చేరువ

- జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్
- ఎమ్మెల్యే కందాలతో కలిసి దవాఖానా ప్రారంభం


కామంచికల్‌లో కంటి అద్దాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

ఖమ్మం మయూరిసెంటర్/రఘునాథపాలెం: నిరుపేదలకు నాణ్యమైన వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకే ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేస్తోందని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ తెలిపారు. ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేటలో రూ.16.40లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రఘునాథపాలెం మండలం కామంచికల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కామంచికల్‌లో బుధవారం మధ్యాహ్నం నాటికి 530 మందికి పరీక్షలు చేసి, 115 మందికి కంటి అద్దాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కంటి పరీక్ష చేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.మాలతి, ఆర్డీఓ రవీంద్రనాథ్, తహసీల్దార్ నర్సింహారావు, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ, ప్రభాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి..

నేలకొండపల్లి: మండలంలో చోరీల నియంత్రణకు పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఆదేశించాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌ను నేలకొండపల్లికి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ కోరారు. మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డికి ఆయన వినతిపత్రాలు అందజేశారు.

మతోన్మాద శక్తులపై ఉద్యమించండి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బీజేపీ అనుబంధ ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద శక్తులపై స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ నేత పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్ అన్నారు. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి, విదేశీ విశ్వవిద్యాలయాలతో పాటు స్వదేశంలోని ఆదాని, అంబానీ, టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు కూడా విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏఐఎస్‌ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నిర్మాణ బాధ్యులు రావి శివరామకృష్ణ, మాజీ రాష్ట్ర నాయకుడు తోట రామాంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సుభాని, ఉపాధ్యక్షుడు ధర్మవరపు యువరాజు, నాయకులు లింగరాజు, సతీష్, చందులాల్, సందీప్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్లు ఆవిష్కరణ

ఖమ్మంగాంధీచౌక్: నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ క్యాలెండర్‌ను బుధవారం ఖమ్మం డివిజనల్ పోస్టల్ కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ బి.రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ యూనియన్ గ్రూప్ సీ డివిజన్ కార్యదర్శి బి.హుస్సేన్, యూనియన్ హైదరాబాద్ సర్కిల్ కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు, కోశాధికారి బి.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు కె.గోవిందరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సీతారాములు, పి.మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు..

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు డిమాండ్ చేశారు. దాడి ఘటనకు సంబంధించిన కరపత్రాలు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్ వెంకటరమణ, భద్రూనాయక్, రెహమాన్, సంజీవరావు, లిక్కి కృష్ణారావు, శ్రీను, ఉపేంద్ర సాహూ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. తహసీల్దార్ పుల్లయ్య, ఎంపీడీఓ జయరాం, ఎంపీపీ మంగీలాల్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన..

మండలంలోని మహ్మదాపురం పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేయగా.. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్, బెంచీలు లేవని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పలువురికి నివాళి..

ఎమ్మెల్సీ తాతా మధు సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు తాతా నిఖిల్‌కు ఎమ్మెల్యే కందాల నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జర్నలిస్టు సంఘాల నాయకులు తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన దారా వీరభద్రం మృతదేహాన్ని ఎమ్మెల్యే కందాల సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సాయమందించారు.

ఎమ్మెల్యేకు వినతి..

కూసుమంచి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇఫ్టూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రాందాస్, జిల్లా ఉపాధ్యక్షులు మీగడ సైదులు, బుచ్చిరాములు, నగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి: అనాథ పిల్లలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని మహాజన సోషలిస్ట్ పార్టీ పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ వంగూరి ఆనంద రావు మాదిగ కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని కలిసి ప్రభుత్వ హామీ నెరవేర్చేలా చూడాలని, ఈవిషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతిపత్రం అందజేశారు. హామీలు నెరవేర్చకపోతే ఈ నెల 30న అనాథపిల్లలతో ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం, కొమ్ము రోషయ్య, పొట్టపింజర బాలస్వామి, వెంకన్న, సత్యనారాయణ, హుస్సేన్, వెంకన్న, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు' నిధులు విడుదల చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: దళితబంధు కోసం 2022–23 సంవత్సరానికి కేటాయించిన నిధులను ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు అందజేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళిత బంధు అందరికీ ఇవ్వాలని సమీకృత కార్యాలయాల భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేసినట్టు చేసి నిధులను దారి మళ్లించడం సరికాదని, దళిత బంధు నిధులు దళిత బంధుకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు ముత్తమాల ప్రసాద్, సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ల సాగర్, పాపిట్ల సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాసరావు, మేఘన, కిరణ్, భిక్షం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

వినతుల పర్వం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో లైటింగ్, కర్టన్స్, బౌండరీ మైక్‌లు తదితరాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో కళాక్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నెలనెలా వెన్నెల నిర్వాహకులు కలెక్టర్ వీపీ గౌతమ్‌కు బుధవారం రాత్రి విన్నవించారు. కార్యక్రమంలో అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళాసంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, సుబ్రహ్మణ్యకుమార్, కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వి.అప్పారావు, నాగబత్తిని రవి, ప్రజానాట్య మండలి కార్యదర్శి సదానందం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..


వినతిపత్రం ఇస్తున్న ఏఐపీకేఎంఎస్ నాయకులు

రఘునాథపాలెం: వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ నరసింహారావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు కేశోతు పాపారావు మాట్లాడుతూ.. కార్మికులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, విద్య, వైద్య సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఉచితంగా 120 గజాలు ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రు.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఆవుల మంగతాయి, కె. లక్ష్మణ్, నరసయ్య, ఎం.బాలు, చారి పాల్గొన్నారు.

ఆర్‌ఎంకు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఆర్టీసీ రీజియన్ నుంచి డిప్యుటేషన్‌పై బదిలీ అయిన డ్రైవర్లను వెంటనే ఖమ్మం రీజియన్‌కు రప్పించాలని టీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు పాటి అప్పారావు, పిల్లి రమేష్ కోరారు. దీనిపై బుధవారం ఆర్‌ఎం ప్రభులతకు వినతిపత్రం అందజేశారు. అలాగే రవాణా శాఖ మంత్రి కార్యాలయంలోనూ వినతి అందజేశారు. ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు బేతంపుడి బుచ్చిబాబు, గుడి బోయిన జగన్నాథం పాల్గొన్నారు.

'ప్రియదర్శిని' విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న చైర్మన్, అధ్యాపకులు

ఖమ్మంరూరల్: హైదరాబాద్ జేఎన్‌టీయూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జేహబ్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని దివ్యశ్రీ సమర్పించిన ప్రాజెక్టుకు ద్వితీయ స్థానం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. గోపాల్ తెలిపారు. సోలార్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ పేస్ట్ మేనేజ్‌మెంట్‌కు ద్వితీయ స్థానం లభించగా.. ఐడియాతాన్, ఐడియా ఆక్సిలరేషన్ ప్రోగ్రాం–2023లో కళాశాలకు చెందిన విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం వారిని కళాశాల చైర్మన్ కె. నవీన్‌బాబు, అధ్యాపకులు అభినందించారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెడ్పీ సెంటర్ నుంచి వైరా రోడ్, పాత బస్టాండ్, మయూరిసెంటర్, నయాబజార్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి, డీఐఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లోని స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, అంకిత పాపారావు, వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్ వద్ద ధర్నా

నేలకొండపల్లి: పంటలు సాగు చేసుకోకుండా.. దారిని కబ్జా చేయటంతో రెండేళ్ల నుంచి పంటలు బీళ్లుగా ఉంచుతున్నామని గిరిజన రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. మండలంలోని తిరుమలాపురానికి చెందిన గిరిజన రైతులకు చెందిన 50 ఎకరాలకు వెళ్లే దారిని గ్రామంలో కొంత మంది కబ్జా చేశారని ఆరోపిస్తూ.. బుధవారం తహసీల్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ దారా ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితుల ప్రతినిధి భూక్యా రవి మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు దారి పంచాయతీని పరిష్కరించకుండా ఉండటంతో పొలాలు బీళ్లుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ చెప్పినా అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. బాధిత రైతులు బానోత్ రంజిత్‌నాయక్, మాలోత్ బాలు, భూక్యా వెంకటేశ్వర్లు, భూక్యా రమాదేవి, బి.భారతి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి వరి నాట్ల పరిశీలన


వరి నాట్లు వేసే విధానాన్ని పరిశీలిస్తున్న ఏఓ

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండల పరిధిలోని పాతలింగాల గ్రామంలో యాసంగి వరి నాట్ల విధానాన్ని మండల వ్యవసాయాధికారిణి బి.తారాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరినాట్లు వేసే క్రమంలో భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ద్రావణంలో వరి నారును ముంచి నాటు వేస్తే చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, కోటమ్మ, సంపత్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

రఘునాథపాలెం: ఎరువుల దుకాణాదారులు ఎరువుల లైసెన్స్ జారీ విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా చట్టప్రకారం వ్యాపారం చేయాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు, రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి భాస్కర్‌రావు డీలర్లకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన రఘునాథపాలెం రైతు వేదికలో ఖమ్మం డివిజన్‌లో ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎరువుల లైసెన్స్ జారీ చేయు వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి వివరించి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రఘునాథపాలెం, కామేపల్లి, ఖమ్మంఅర్బన్ మండల వ్యవసాయ అధికారులు భాస్కర్‌రావు, తారాదేవి, బి.కిషోర్‌బాబు, డీలర్లు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

తిరుమలాయపాలెం: మిర్చి సాగు చేసి లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో తెగులు సోకిన మిర్చి పంటలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తుల్లూరి నాగేశ్వరరావు, నాయకులు బాలు, బాలాజీ, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి


మాట్లాడుతున్న ఏఓ

నేలకొండపల్లి: వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని నేలకొండపల్లి ఏఓ కందుల అరుణ సూచించారు. బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె ఏఈఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం పంటలకు సోకే చీడ, పీడల గురించి రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మండలంలో వ్యవసాయ శాఖ ఆదర్శంగా ఉండేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాల యాజమానులు రైతులు కొనుగోలు చేసిన ప్రతీ దానికి రశీదు ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతులు విచక్షణారహితంగా పురుగు మందులు వాడొద్దని, వ్యవసాయాధికారు ల సూచనలు, సలహాలు మేరకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఈఓలు పాల్గొన్నారు.

ఓటు హక్కు విలువైంది

ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు చాలా విలువైందని పలువురు వక్తలు తెలిపారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో మాక్ పోలింగ్, వక్తృత్వ పోటీలు, ర్యాలీ నిర్వహించగా.. పలు చోట్ల కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి ముగ్గుల పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును దుర్వినియోగం చేయబోమని ప్రతిజ్ఞ చేయించారు.

– సాక్షి నెట్‌వర్క్


కూసుమంచి: జేవీఆర్ కళాశాలలో మాట్లాడుతున్న తహసీల్దార్ మీనన్


ఖమ్మం సహకారనగర్: ఎస్‌బీఐటీ కళాశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల చైర్మన్ జి.కృష్ణ


ఏఎస్ఆర్ శాంతినగర్ జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న డీఐఈఓ రవిబాబు


నేలకొండపల్లి: కొత్తకొత్తూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్ రాధాకృష్ణ


తిరుమలాయపాలెం: పిండిప్రోలు కళాశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ మంగీలాల్


ఖమ్మం క్రైం: ఆర్టీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీఓ కిషన్‌రావు, సిబ్బంది


ఖమ్మం స్పోర్ట్స్: జిల్లా నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో ఓటర్స్ డే ర్యాలీ


కూసుమంచి: నాయకన్‌గూడెంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా


ఖమ్మంమయూరిసెంటర్: 22వ డివిజన్‌లోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో..